01ATP09F.qxd:01ATP09F.qxd 10/10/22 11:13 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 10 అక్టోబర్ 2022 పేజీలు : 04

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

- పాల్గొన్న మంత్రి ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యే అనంత
- కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు, ఎంపి తలారి రంగయ్యలు

పాతూరులోని వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అనంతపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిలు పాతూరులోని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వాల్మీకి జయంతి అధికారికంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. వాల్మీకుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కార్పోరేషన్లు, ఫెడరేషన్లు ఏర్పాటు చేసిందన్నారు. సంక్షేమ పథకాలలో పెద్ద ఎత్తున వాల్మీకులు లబ్దిపొందుతున్నారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రామాయణం రచించి వాల్మీకి ఆదికవిగా గుర్తింపు పొందారన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ విషయంపై అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి రామాయణం ద్వారా ప్రతి మనిషి ఎలా ప్రవర్తించాలో ప్రపంచానికి తెలియజేశారన్నారు. పాతూరులోని వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపి తలారి రంగయ్యలతో కలిసి మంత్రి స్థానిక వాల్మీకి కళ్యాణ మండపంలో వాల్మీకి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. సూర్యచంద్రులు ఉన్నంత వరకు వాల్మీకి రాసిన రామాయణం ఖ్యాతి నిలిచే ఉంటుందన్నారు. త్వరలోనే వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చోటు దక్కాలని ఆకాంక్షించారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వాల్మీకులకు ప్రాధాన్యత దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దు అకాడమి చైర్‌పర్సన్ నదీమ్ అహ్మద్, అహుడా చైర్ పర్సన్, మహాలక్ష్మి శ్రీనివాస్, రాష్ట్ర నాటక అకాడమి చైర్‌పర్సన్ హరిత, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్ రెడ్డి, బిసి కార్పోరేషన్ ఈడి నాగముని తదితరులు పాల్గొన్నారు.

వైసిపినేత దారుణహత్యతో ఉలిక్కిపడిన హిందూపురం

- పిఎం రిపోర్టులో 21 చోట్ల కత్తిపోట్లు - మృతదేహంతో రాస్తారోకో
- కుటుంబానికి సిఎం జగన్ ఫోన్‌లో పరామర్శ - అర్బన్ సిఐ, ఎస్ఐ విఆర్‌కు

మృతదేహంతో రాస్తారోకో దృశ్యం

మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

హత్యకు గురైన రామకృష్ణారెడ్డి (ఫైల్‌ఫోటో)

హిందూపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ప్రశాంతతకు మారుపేరు అయిన హిందూపురంలో వైకాపా మాజీ సమన్వయక్త చౌళూరు రామకృష్ణారెడ్డి స్వగ్రామం చౌళూరులో తన ఇంటి వద్ద దారుణహత్యకు గురికావడంతో ఈ ప్రాంతవాసులు ఉలిక్కిపడ్డారు. రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపిన సంఘటనకు సంబంధించి వివరాలు....వైఎస్ జగన్ పార్టీ పెట్టినప్పటి నుండి ఈ ప్రాంతంలో జెండా పట్టిన తొలి నేతగా సమన్వయకర్తగా గుర్తింపు పొందిన చౌళూరు రామకృష్ణారెడ్డి (రాము)ను గుర్తుతెలియని వ్యక్తులు కళ్లల్లో కారం కొట్టి వేట కొడవళ్లతో విచక్షణారహితంగా నరికి చంపగా పోస్టుమార్టం రిపోర్టులో 21 చోట్ల నరికిన గుర్తులు కనిపించాయి. హత్య జరిగిన సమయం దాదాపు 9 గంటల ప్రాంతం నుండి ఈ ప్రాంతం వైసిపి కార్యకర్తల ఆందోళనలతో ఉద్రిక్తత తలెత్తింది. ఆసుపత్రికి తరలించేలోపే చనిపోగా రాత్రికి రా త్రి జిల్లా ఎస్పి, ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. కాగా వైకాపా నియోజక వర్గం ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ వ్యతిరేక వర్గంలో ఒకరుగా వున్న చౌళూరు రాము హత్యకు గురికావడం పార్టీ విభేదాలే కారణమని ఇది రాజకీయ కక్షతోనే జరిగిందని మృతుని తల్లి నారాణయమ్మ తీవ్రంగా ఆరోపించింది. ఎంఎల్‌సి ఇక్బాల్‌తో పాటు పిఎ గోపి, రవికుమార్, మాజీ ఎంపిపి నంజుండరెడ్డి, తదితరులు హత్య చేశారని ఆమె తీవ్ర ఆవేదనతో మీడియాకు తెలిపింది. ఆసుపత్రికి వచ్చిన అర్బన్ సిఐ జిటి నాయుడు, ఇతర పోలీసులను ఉద్దేశించి మీరే ఈ హత్య చేయించారని కూడా ఆమె ఆరోపించింది. ఈ ఘటన తెలుసుకున్న అనంతపురం రేంజ్ డిఐజి రవికుమార్ సీరియస్‌గా పరిగణిస్తూ సిఐ జిటి నాయుడు, ఎస్ఐ కరీంను విఆర్‌కు పంపుతున్నట్లు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. విచారణ అధికారిగా టూటౌన్ సిఐ వెంకటేశ్వర్లును నియమించారు. హత్య జరిగిన చోట క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలు సేకరించినట్లు తెలిసింది. నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఆంధ్ర, కర్నాటక సరిహద్దులో నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు తీసుకున్నామని ఇన్‌చార్జ్ డిఎస్‌పి రమాకాంత్ తెలిపారు. కాగా ఆదివారం ఉదయం రాము మృతదేహానికి పోస్టుమార్టం అయిన అనంతరం 9 గంటల సమయంలో స్వగ్రామానికి తరలిస్తూ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో వైసిపి కార్యకర్తలు రాస్తారోకోకు దిగారు. ఘటనకు కారణమైన దోషులను వెంటనే పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం అక్కడి నుండి స్వగ్రామానికి తరలించి ఇంటి వద్ద మృతదేహాన్ని వుంచారు. రాము సోదరి కెనడా నుండి రావాల్సి వుండడంతో సోమవారం అంత్యక్రియలు చేయనున్నారు. సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షులు, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి మాధవ్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, సరిహద్దు కర్నాటకలోని గౌరిబిదనూరు ఎమ్మెల్యే శివశంకర్‌రెడ్డి, పెనుకొండ నాయకురాలు, మృతుడు రాముకు వరుసకు వదిన అయిన గంగుల భానుమతి, ఏపి ఆగ్రోస్‌చైర్మన్ నవీన్‌నిశ్చల్, సీనియర్ నాయకులు కొండూరు

మీడియాతో మాట్లాడుతున్న డిఎస్‌పి

వేణుగోపాల్‌రెడ్డి, ఏపి రెడ్డి సంఘం అధ్యక్షులు నరేష్‌కుమార్‌రెడ్డి, తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. శంకర్‌నారాయణ తదితరులు మాట్లాడుతూ హత్య వెనుక ఎంతటి వారు వున్నా ప్రభుత్వం ఉపేక్షించబోదని సూత్రదారులు, పాత్రదారులను పట్టుకుని కఠినంగా శిక్షపడేటట్లు చేస్తుందన్నారు. మృతదేహాన్ని సందర్శించేందుకు నాయకులు గ్రామంలోకి వచ్చినప్పుడు భారీ సంఖ్యలో వున్న మహిళలు, స్థానికులు, రాము వర్గీయులు, కార్యకర్తలు నాయకులకు అడ్డు తగిలారు. ఎంఎల్‌సి ఇక్బాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాము మాతృమూర్తి నారాణయమ్మను ఫోన్‌లో పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం అండగా వుంటుందని సిఎం చెప్పినట్లు తెసింది. అయితే ఫోన్‌లో నారాయణమ్మ స్పందిస్తూ హిందూపురం ప్రాంతంలో వైసిపి జెండా పట్టిన మొట్టమొదటి వాడు నా కుమారుడిని హత్య చేశారని ఎక్కడి నుండో ఇక్కడికి పంపిన ఆ వ్యక్తి ఇందుకు కారణమని పేర్లతో సహా సిఎంతో ఆమె ఆక్రోశంతో మాట్లాడినట్లు తెలిసింది. ఇదిలా వుండగా హత్య కేసులో ఆరుగురిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎంఎల్‌సి పిఎ గోపితో పాటు రవి, వరుణ్, నాగుడు, మురళి, నంజుండరెడ్డి పేర్లు వున్నాయి. వీరిలో ముగ్గురిని ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సుమారు రెండున్నర దశాబ్దాల క్రితం హిందూపురం నియోజకవర్గంలో పరిగి మండలంలోని శాసనకోట గ్రామంలో టిడిపి, కాంగ్రెస్ పార్టీల మధ్య మారణహోమం జరిగింది. సొంత బంధువులు అయినప్పటికి రెండు పార్టీల్లో వున్న నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, అంగడి నరసింహారెడ్డిలు దారుణహత్యలకు గురికావడం జరిగింది. హిందూపురం ప్రాంతంలో ఆనాడు రక్తచరిత్ర సంఘటన జరగగా మరోసారి ఇలాంటి సభ్యసమాజం తలదించుకునేలా నీచమైన దారుణ సంఘటన రాము హత్య అని చెప్పవచ్చు. పోలీసుల నిర్లక్ష్యం, పరోక్ష సహకారంతో హత్య జరిగిందని వైసిపిలో అసమ్మతినాయకులు, మృతుని కుటుంబీకులు తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకున్నారు. రాష్ట్రంలోనే తీవ్ర కలకలం రేపిన ఘటనకు అసలు కారణం రాజకీయ విభేదాలేనా లేక మరే ఇతర కారణాలు కూడా వున్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా హిందూపురం పట్టణం, చౌళూరు గ్రామంలో అదనపు పోలీసు బలగాలను మొహరించి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

- గ్రామ స్వరాజ్య స్థాపనే సీఎం జగనన్న ధ్యేయం - ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విప్ కాపు

గుమ్మఘట్ట, అక్టోబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండల చైర్మన్, రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండల పరిధిలోని గోనభావి గ్రామంలో ఆదివారం చేపట్టారు. విప్ కాపు రామచంద్రారెడ్డి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం గత మూడేళ్లుగా ప్రజల సంక్షేమం కొరకు అందించిన సంక్షేమ పథకాలలో లబ్ధిదారులకు సంబంధించిన బ్రౌజర్లను ప్రజ వద్దకు తీసుకుంటూ ప్రభుత్వం ప్రజల బాగోగుల కోసం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్య స్థాపన చేపట్టాలని కలలు కన్నారని ఆయన కలలను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో తలెత్తే సమస్యలను పరిష్కారం కొరకు గ్రామంలోనే సచివాలయాలను ఏర్పాటు చేసి ఆ సమస్యలను పరిష్కారం కొరకు అధికార గణాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం చేపట్టాలని అధికార గణాన్ని పురమాయించడం జరిగింది. సచివాలయం వ్యవస్థ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ప్రతి గ్రామంలోనూ పటిష్టంగా, శక్తివంతంగా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వెనుకడుగు వేయకుండా ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ వాటిని పరిష్కరింప చేస్తోందన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ సంక్షేమం, రైతు సంక్షేమం, ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం సీఎం జగనన్న పాటుపడుతోందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి మరో 30 ఏళ్లు సీఎంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేష్, ఎంపిపి భవాని, ఎంపిడిఓ సురేష్‌బాబు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్తిరెడ్డి, మండల కన్వీనర్ బోయ మంజునాథ, ప్రతాప్‌రెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, సర్పంచు రాజేష్, సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు, వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంతోనే అభివృద్ధి

- జె ట్యాక్స్‌కు భయపడి పరిశ్రమలు పరార్ -గుట్టూరు బాదుడే బాదుడులో బికె.పార్థసారథి

బాదుడే బాదుడు కార్యక్రమంలో బికె.పార్థసారథి

పెనుకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

.తెలుగు దేశం హయాంలోని అభివృద్ధి జరిగిందని వైసీపీ పాలనలో పరిశ్రమలు పరారయ్యాయని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం గుట్టూరులో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కియా పరిశ్రమరాకతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఒక ఎకరా భూమి లక్ష రూపాయలు ఉంటే పరిశ్రమ ఏర్పాటుతో కోట్లు పలుకుతోందన్నారు. వైకాపా అధికారం చేపట్టిన అనంతరం జెట్యాక్స్‌కు భయపడి 40 పరిశ్రమలు కర్ణాటక, తమిళనాడు వలస వెళ్లాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే పరిశ్రమలలో బాదుడేబాదుడు కార్యక్రమం తమ్ముళ్లతో చేయిస్తున్నారని విమర్శించారు. పెనుకొండ ప్రాంతం అభివృద్ధి చెందింది అంటే ఒక తేదేపాతోనే సాధ్యమని ఆయన అన్నారు. సంక్షేమం పేరుతో వైకాపా ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచుతోందన్నారు. సామాన్య ప్రజలు బతకడమే కష్టరతమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు ఆకాశాన్నంటుతున్నాయని, ప్రజలు పడుపునిండా తినలేని దుస్థితి నెలకొందన్నారు. కరెంటు బిల్లుల నుంచి వంట నూనెల వరకు విపరీతంగా ధరలు పెంచారని ఆయన అన్నారు. ప్రజలు ఇప్పటికైనా గుర్తించి వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు మునిమడుగు వెంకట రాముడు, కేశవయ్య, లక్ష్మినారాయణరెడ్డి, బాబుల్‌రెడ్డి, సుబ్బరాయుడు, నాగరాజు, మండల పార్టీ కన్వీనర్ సిద్దయ్య, సుబ్బరత్నమ్మ, రమేష్‌నాయుడు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి మహోత్సవములో ప్రోటోకాల్ వివాదం

- అధికారులను నీలదిసిన వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్
- పలు ఆటంకాల నడుమ కొనసాగిన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

బీసీ సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జ్ డీడీ నాగముని ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో వాల్మీకి భవనంలో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవములో ప్రోటోకాల్ వివాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపి తలారి రంగయ్య, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ నదీం అహ్మద్, అహుడ ఛైర్మెన్ మహలక్ష్మి శ్రీనివాస్, జెడ్పీ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ, వాల్మీకి పెద్దలు హాజరయ్యారు. స్టేజ్ పైకి అందర్ని ఆహ్వానించే బాధ్యతలను కళ్యాణదుర్గం బీసీ హాస్టల్ వార్డెన్ ఆశ్వర్థకు అప్పగించారు. మంత్రి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సమయంలో ఇతర ప్రజా ప్రతినిధులను స్టేజ్ పైకి పిలవకపోవడంతో ప్రజా ప్రతినిధులు బీసీ సంక్షేమ శాఖ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత మళ్ళీ స్టేజ్ పైకి పిలవడంతో అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మొదట మంత్రి మాట్లాడుతున్న సమయంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు పైకి లేచి ప్రోటోకాల్ ప్రకారంగా డైరెక్టర్లను స్టేజ్ పైకి పిలవరా? చీఫ్ గెస్ట్‌ల ప్రసంగం అయిపోయిన తర్వాత పిలుస్తారా? అని బీసీ వేల్ఫేర్ అధికారులను ప్రశించారు. పిలిచేవాళ్ళకు ఏట్ల వుందో గానీ...వచ్చే వాళ్ళకు మాకు సిగ్గులేదు పోండి అని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రోటోకాల్ పాటించకపోతే ఎట్ల సార్ అని నీలదియడం జరిగింది. దీంతో ఇన్‌చార్జ్ డీడీ మైకు తీసుకొని క్షమించండి సార్...ఛైర్మెన్లు, డైరెక్టర్లు అందరూ స్టేజ్ పైకి రావాలని ఆహ్వానించడంతో అప్పుడు ఆయన స్టేజ్ పైకి వెళ్ళారు. అలాగే పలు మార్లు కరెంట్ పోవడం, రావడం జరిగింది. ఎంతో మంది వాల్మీకులతో జరగాల్సిన ఈ కార్యక్రమం చాలా తక్కువ మంది వాల్మీకులతో జరపడం బీసీ సంక్షేమ శాఖ నిర్లక్ష్యమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆహ్వాన పత్రాలు పంచిన తర్వాత వేదిక మార్పు

వాల్మీకి జయంతి మహోత్సవము కార్యక్రమాన్ని మొదట జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించాలని బీసీ సంక్షేమ శాఖ అధికారులు నిర్ణయించి ఆ విధంగా ఆహ్వాన పత్రాలను కూడా ముద్రించి అందరి ప్రజా ప్రతినిధులకు అందజేశారు. అయితే ఆ కార్యక్రమాన్ని అందరూ వ్యతిరేఖించాలని పలువురు వాల్మీకి సోదరులు ముందుగానే నిర్ణయించుకొని వారి వారి వాట్సాఫ్ గ్రూపుల్లో షేర్ చేసుకున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి రావడంతో ఇన్‌చార్జ్ డీడీ ఓ ప్రజా ప్రతినిధితో మాట్లాడి రెండు రోజులు ముందు అంటే శుక్రవారం జయంతి మహోత్సవమును వాల్మీకి కళ్యాణమండపంలో నిర్వహించాలని నిర్ణయించి మరొక సారి ఆహ్వాన పత్రికలు ముద్రించి అందరి ప్రజా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఇలా పలు ఆటంకాల నడుమ కార్యక్రమం కొనసాగింది.

అధికారులను నీలదిస్తున్న వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు

వాల్మీకుల సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ డిమాండ్‌తో విజయవాడ ధర్నా చౌక్‌లో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం, వాల్మీకి జేఏసీల ఆధ్వర్యంలో చేపట్టిన వాల్మీకుల నిరవధిక సత్యాగ్రహ దీక్షలో ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆదివారం పాల్గొన్నారు. దీక్ష చేస్తున్న వాల్మీకి నాయకుడు ఈశ్వరయ్య, ఇతర నాయకులను పరామర్శించిన ఆయన ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ డిమాండ్‌కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు ఎమ్మెల్యేకు షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాల్మీకి నాయకులు వి.సుంకరత్నమ్మ, బి.ప్రతాప్ నాయుడు, రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, గోపాల్, ఆనంద్ పాల్గొన్నారు.

వాల్మీకుల సత్యాగ్రహ దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

రామాయణ సృష్టికర్త సంస్కృతభాష ఆదికవి వాల్మీకి మహర్షి

- టిడిపి సీనియర్ నేత, పిజేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పెరుమాళ్ళ - ఘనంగా వాల్మీకి మహర్షి జయంతోత్సవాలు

పామిడి, అక్టోబర్ 09 ప్రభాతవార్త

సంస్కృత సాహిత్యంలో పేరెన్నిక గల కవి రామాయణ సృష్టికర్త సంస్కృతభాషకు ఆదికవిగా గుర్తింపును పొందిన వాల్మీకి మహర్షి శ్లోకమనే ప్రక్రియను కనుగొని ప్రాచేతసుడుగా ప్రసిద్ధి చెందాడని టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి కొనియాడారు. వాల్మీకి జయంతోత్సవాలను వాల్మీకి సోదరులు ఆదివారం ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో పురవీధుల్లో ఊరేగించారు. ఈమేరకు టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పామిడి, గుత్తి, బసినేపల్లిలో జరిగిన వాల్మీకి మహర్షి జయంతోత్సవాలకు హాజరై ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం రా ్యలీలో పాల్గొన ్న వాల్మీకి సోదరులకు శతశ్లోకీ రామాయణం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లాడుతూ రాముడి జీవిత చరిత్రను రామాయణముగా మహాకావ్యరచన గావిచి వాల్మీకి మహర్షి ఆదికవి అయ్యాడన్నారు. శ్రీరాముడు వాల్మీకిని అరణ్యవాసంలో కలిసినట్లు సీతను వనవాసానికి పంపినప్పుడు వాల్మీకి ఆ శ్రమంలోనే ఆమె ఉన్నట్లు అక్కడే సీత లవ, కుశలకు జన్మనివవ్వటం వారి విద్యాభ్యాసం వాల్మీకి శిష్యరికంలో జరిగినట్లు రామాయనం ద్వార తెలుస్తోందన్నారు. ఈకార్యక్రమంలో పిజేఆర్ ట్రస్టు పామిడి, గుత్తి ఇన్‌చార్జులుదాసరి లక్ష్మికాంతమ్మ, కరిడికొండ సూరి, సభ్యులు కత్రిమల మల్లయ్య, పాలాక్షిరెడ్డి, శ్రీరాములు, శివ, రామలింగారెడ్డి, డాక్టర్ మక్బుల్, మారుతీరెడ్డి, రమేష్, నిరంజన్, మాజీ సర్పంచులు కృష్ణారావు, సుంకన్న, తెలుగు యువత నాయకులు సుధాకర్‌నాయుడు, నరేంద్రచౌదరీ, ఓబులేసు, వేణుగోపాల్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పులికొండ, నరశింహులు, టిడిపి నాయకులు, వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పెరుమాళ్ళ

పామిడిలో శతశ్లోకీ రామాయణం పుస్తకాలను అందజేస్తున్న పెరుమాళ్ళ

వాల్మీకి జయంతి ఉందని తెలిసినా...

సెలవుపై వెళ్ళిన డీడీ, ఏబీసీడబ్ల్యూవో

ఈనెల 9వ తేదీ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాల్మీకి జయంతి మహోత్సవము నిర్వహించాలని రాష్ట్ర కార్యాలయం నుంచి జిల్లా కార్యాలయానికి ఉత్తర్వులు వచ్చాయి. ఆ ఉత్తర్వులను డీడీ ఖుష్బూ కొఠారి, అనంతపురం ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి ఇద్దరు చదివారు. కానీ ఆ డీడీ ఈనెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సెలవు పెట్టి ఇన్‌చార్జ్ బాధ్యతలను బీసీ కార్పొరేషన్ ఈడీకి అప్పగించింది. అలాగే జిల్లా కేంద్రంలో ఉండే ఏబీసీడబ్ల్యూవో కూడా 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు సెలవు పెట్టి ఇన్‌చార్జ్ బాధ్యతలను కళ్యాణదుర్గం ఎఫ్ఏసి ఏబీసీడబ్ల్యూవో నరసింహారావుకు అప్పగించింది. డీడీ, ఏబీసీడబ్ల్యూవోకు వాల్మీకి జయంతి మహోత్సవము కార్యక్రమం ఉందని తెలిసినా కూడా వారిద్దరూ ఒకే సారి సెలవుపై వెళ్ళడం పలు విమర్శలకు దారి తీసింది.

ఏబీసీడబ్ల్యూవో తలకు గాయం

కళ్యాణదుర్గం ఎఫ్ఏసీ ఏబీసీడబ్ల్యూవో నరసింహారావు అనంతపురం ఇన్‌చార్జ్ ఏబీసీడబ్ల్యూవోగా కూడా బాధ్యతలు నిర్వరిస్తున్నారు. అందులో భాగంగా ఆయనకు ఇన్‌ఛార్జ్ డీడీ వాల్మీకి జయంతి మహోత్సవము స్టేజ్ ఏర్పాటు బాధ్యతలను అప్పగించారు. కార్యక్రమానికి అవసరమైన సప్లయర్ సామన్లు కోసం ఆయన శనివారం రాత్రి సప్లయర్ షాప్ వద్దకు వెళ్ళినప్పుడు అక్కడ పెద్ద గెరిటె తలమీద పడటంతో పెద్ద గాయం అయ్యింది. రక్తం కూడా ఎక్కువుగా పోతుండటంతో ఆయన వెంట ఉన్న సిబ్బంది ఆయన్ను ఓ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. తలలో లోతుగా గాయం కాకపోవడంతో ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్లు చెప్పడంతో అధికారులు ఊపరి పీల్చుకున్నారు. అయినా కూడా ఆయన ఎలాంటి విశ్రాంతి తీసుకోకుండా ఆదివారం కూడా జయంతి మహోత్సవము కార్యక్రమానికి హాజరై అక్కడ తన విధులను నిర్వర్తిస్తూ అందరితో శభాష్ అనిపించుకున్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

- వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయం

వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆదికవి మహాకవి అని రాష్ట్రంలో ఉన్నటువంటి వాల్మీకి సోదర, సోదరీ మణులందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు..మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. ఆదివారం మడకశిర పట్టణంలో అంగరంగ వైభవంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు వాల్మీకి కులస్తులందరూ ఘనంగా జరుపుకున్నారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా రా ష్ట్ర తెలుగు దేశం ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని, మాట్లాడుతూ.. కృషి ఉంటే మనుషులు రుషులు అవుతారు అని చరిత్ర చెబుతుందని ఈ రోజు మనమందరం వాల్మీకి జయంతిని ఎందుకు మనం రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని చూస్తే మహానీయులు వారి జీవితాన్ని మనం ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకుని వారి అడుగు జాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వాల్మీకిమహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు ఓబులేసు, మాధవరాజు, యువ నాయకుడు చింత పండు మోహన్, మనోహర్, గోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రజెంట్ కౌన్సిలర్ నరసింహరాజు, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కళ్లమరి సర్పంచు నాగరాజు, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు, బెగార్లపల్లి రవి, కృష్ణమూర్తి, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం

సోమందేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

రామాయం సృష్టికర్త, త్రేతాయుగం నాటి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అన్ని వర్గాలకు ఆదర్శప్రాయమని మండల వాల్మీకి నాయకులు ముక్త కంఠంతో పలికారు. ఆదివారం వాల్మీకి జయంతిని పురస్కరించుకుని వాల్మీకి సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి సోదరులు నేరుగంటి చంద్రశేఖర్, డివి ఆంజినేయులు, మండ్లి హనుమంతు, వెంకటరత్నం, వేణు తదితరులు మాట్లాడుతూ.. పురాతన రామాయణ సృష్టికర్త వాల్మీకి జీవితం భావితరాలకు ఆదర్శప్రాయ మన్నారు. ప్రస్తుత సమాజంలో వాల్మీకులు అన్ని రంగాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్నారని, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి వారి అభ్యున్నతికి తోడ్పడేలా నేటి పాలకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాల్మీకులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు, వాల్మీకులు

కళాశాలలో వాల్మీకి జయంతి వేడుకలు

అగళి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రం లోని అగళి కెజిఎ గుప్తా కళాశాలలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆది కవి వాల్మీకి రామాయణాన్ని రచించారని ఆ మహానుభావున్ని తలచుకుని జయంతి వేడుకలను భాగా జరుపుకోవడం సంతోష దాయకమన్నారు. ఈ కళాశాలకు కూడా శ్రీ మహర్షి వాల్మీకి అని పెట్టడం గర్వకారణం అని కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, ట్రస్టి సభ్యులు కృష్ణప్ప, రవికుమార్, శివప్ప, ప్రిన్సిపాల్ రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ట్రస్టు సభ్యులు

యోహానా నిఫ్సీ చర్చిలో వరల్డ్ ఫాదర్స్‌డే వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షులు

గోరంట్ల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పట్టణంలోని యొహానా నిఫ్సీ చర్చిలో ఆదివారం ప్రపంచ ఫాదర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ప్రణీత్‌నిహార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సంఘ కాపరి రెవరెండ్ విజయ్ రీచెర్స్‌ను స్థానిక సంఘం ఘనంగా సన్మానించారు. అనంతరం ఫాస్టర్ మాట్లాడుతూ వరల్డ్ ఫాదర్స్ డే సందర్భంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహించుకోవడం ఆనందగా వుందని తెలిపారు. ఈ నేపథ్యంలో వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చంటి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

రామగిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండలంలో పలు గ్రామాల్లో వాల్మీకి సంఘం నాయకులు వాల్మీకి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీహరిపురం, పేరూరు, రామగిరి తదితర గ్రామాల్లో వాల్మీకి జయంతిని జరుపుకున్నారు. గ్రామాల్లో జ్యోతులు, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి వాల్మీకి మహర్షికి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీహరిపురంచ, రామగిరిలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేరూరులో వాల్మీకి మహర్షి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడిచుట్టు ప్రదక్షిణలతో మొక్కులు చెల్లించుకున్నారు. వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకుని వాల్మీకులు ముందుకు వెళ్లాలని ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

జైశ్రీరామ్ మంత్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన సద్గురువు మహర్షి వాల్మీకి

-జయంతి వేడుకల్లో వాల్మీకులు, కాషాయ, తెలుగుదళం

జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

గోరంట్ల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ వద్ద గల వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద బోయ సంఘం నాయకులతో పాటు బిజెపి, టిడిపి, వైకాపా నాయకులు సైతం ఈ వేడుకల్లో పాలుపంచు కున్నారు. ఇందులో భాగంగా ఆయా పార్టీల నాయకులు, కులసంఘం పెద్దలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వాల్మీకి మహర్షి గొప్పతనం వివరించారు.

బిజెపి ఆధ్వర్యంలో : వాల్మీకి జయంతి పురస్కరించుకుని స్థానిక నియోజకవర్గం ఇన్‌చార్జ్ జిఎం శేఖర్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి నేతృత్వంలో మండల నాయకులు శంకర్‌రెడ్డి, నజురుల్లా, పూలగంగాధర్, మేదర శ్రీనివాసులు, ఖజేంద్ర, లక్ష్మీదేవి, లక్ష్మినర్సు, చంద్ర, బాలకృష్ణ, వెంకటేష్, తదితరులు ఈ కా ర్యక్రమంలో పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో : పట్టణంలోని బస్టాండ్ వద్ద గల వాల్మీకి విగ్రహానికి టిడిపి నాయకులు వినాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లాలచెరువు చంద్ర నేతృత్వంలో మెడికల్‌స్టోర్ శ్రీనివాసులు, మంజులమ్మ, హరి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.

వాల్మీకుల ఆధ్వర్యంలో : గోరంట్ల మండల బోయ సంఘం నాయకుల నేతృత్వంలో పట్టణంలోని రాజీవ్‌కాలనీ, బస్టాండ్ వద్ద గల వాల్మీకి విగ్రహాల వద్ద సంఘం నాయకులు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా బోయ లక్ష్మినారాయణ, వెంకటనారాయణ, సర్పంచు రామాంజినేయులు, ఉపసర్పంచు శ్రీనివాసులు, సాయి, పాలసముద్రం నరసింహులు, శంకర, అన్న పూర్ణ ఆది, మెడికల్‌స్టోర్ చలపతి, వెంకటేష్, నాగమణి, మంజుల, వెంకట రమణ, కేశప్ప, తదితరులు ఆయా విగ్రహాల వద్ద వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కొనియాడారు. అలాగే జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల జెడ్‌పిటిసి పాలె జయరాంనాయక్, నాగేనాయక్, రంగారెడ్డి, వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకల్లో పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి సమాజానికి ఆదర్శనీయం

వాల్మీకి విగ్రహానికి విశేష పూజలు

అమరాపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని హలుకూరు గ్రామంలో హలుకూరు వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర కార్మికశాఖ హలుకూరు వాల్మీకి రాఘ వేంద్ర, వాల్మీకి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్, ఎంపికి కెంకెర ఈరన్న, జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, వలస ఎంపిటిసి శ్వేత నగేష్, మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు నిజలింగప్ప పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వాల్మీకి విగ్రహానికి పురోహితులు అభిషేకం, అర్చనలు నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హలుకూరు రాఘవేంద్ర, అనిల్‌కుమార్‌లు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సమాజానికి ఆదర్శనీయమని.. ఆయన రచించిన రామాయణ విలువలు సదా ఆచరణీయమన్నారు. అనంతరం వాల్మీకి చిత్రపటాన్ని ఊరేంపు నిర్వహించి ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఇందులో వాల్మీకి మండల సంఘం నాయకులు గాదీరప్ప, రాజశేఖర్, మాజీ ఎంపిటిసి కృష్ణమూర్తి, ఆలాదపల్లి కాంతరాజు, సర్పంచ్ శివలింగప్పతోపాటు హలుకూరు వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీలో రోళ్ల జట్టు విజేత

అమరాపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలో హలుకూరు గ్రామం నందు హలుకూరు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల క్రికెట్ టోర్నమెంటు నందు రోళ్ల జట్టు విజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన హలుకూరు జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 38 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసి రోళ్ల జట్టు 7 ఓవర్లలో 39 పరుగులు సాధించి విజేతగా నిలిచింది. విన్నర్ జట్టు రోళ్లకు రూ. 15 వేల రూపాయలు వాల్మీకి రాఘవేంద్ర అందజేయగా రన్నర్ జట్టుకు రూ. 10 వేలను డాక్టర్ రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులుగా వైకాపా నాయకులు పిఆర్ నరసింహమూర్తి, హలుకూరు సతీష్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈకార్యక్రమం నందు హలుకూరు క్రికెట్ టీం సభ్యులు గోవర్ధన్, సాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీల్డ్ అందుకుంటున్న దృశ్యం

పూర్వపు బాల్య విద్యార్థుల కలయిక

-వానవోలు హైస్కూల్‌లో 1981-82 అపూర్వ కలయిక

పూర్వపు విద్యార్థుల కలయికలో పాల్గొన్న దృశ్యం

గోరంట్ల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

చిన్ననాడు తరగతి గదిలో చదువుకున్న తీపి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ప్రస్తుతం 58 సంవత్సరాల వయసులో 48 సంవత్సరాల క్రితం పూర్వపు విద్యార్థులుగా వున్న వారు అపూర్వ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని తీపి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. మండలంలోని వానవోలు ప్రభుత్వ హైస్కూల్‌లో 1981-82 సంవత్సరానికి చెందిన విద్యార్థులు 40 సంవత్సరాల తరువాత సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో భాగంగా ఆనాటి విద్యార్థులు మిట్ట సత్యనారాయణ, అహమ్మద్‌బాషా, వెంకటరమణ, నందమోహన్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, నగేష్, శ్రీనివాసులు, వేణుగోపాల్, సీతారామ్, నాగమణి, సుశీల, రంగమ్మ, మంజుల ఆధ్వర్యంలో ఈ సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో నాటి తీపి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ కోలాటం, కబడ్డీ, బ్యాడ్మింటన్, వాలీబాల్ అడుతూ తన్మయం పొందారు. ఈ జ్ఞాపకాలను రాబోవు రోజుల్లో గుర్తు చేసుకునే విధంగా త్వరలోనే కుటుంబాల సందర్భంగా మరో సమ్మేళనం నిర్వహించుకుందామని తీర్మానించుకున్నారు.

రైతులందరూ ఇకైవైసి చేయించుకోవాలి

రామగిరి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

రామగిరి మండలంలోని ఇంటి నమోదు చేసుకున్న రైతులందరూ రైతు భరోసా కేంద్రంలో సోమవారం లోపు ఇకైవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ తెలిపారు. లేని పక్షంలో క్రాప్ ఇన్సురెన్స్, పంట నష్ట పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడి) రావని ఆయన సూచించారు.

వాల్మీకులకు ఎస్‌టి రిజర్వేషన్ కల్పించాలి

-మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు, అక్టోబర్ 09, ప్రభాతవార్త



వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకులను ఎస్‌టిలుగా గుర్తించి చిత్తశుద్ధితో వాల్మీకుల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పల్లె మాట్లాడుతూ, వాల్మీకి జీవిత చిత్ర ఎంతో మహోన్నతమైనదని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడచి తమ జీవితాలలో పరివర్తన తెచ్చుకోవాలన్నారు. వాల్మీకులు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం పురోగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ ఉపాధ్యక్షులు బండ్లపల్లి రాజు, శ్రీసత్యసాయి వాల్మీకి సాధికారత కమిటీ అధ్యక్షులు బోయ రామాంజినేయులు టిడిపి జిల్లా నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, కన్వీనర్లు వలిపి శ్రీనివసులు,రామకృష్ణ,డిపోభాస్కర్,నాయకులు సామకోటి ఆదినారాయణ, బేకరీ నాయుడు, మాజీ సర్పంచ్‌లు శివ, కిష్టప్ప, మాజీ ఎంపిటిసి సురేష్, కిరణ్,మురళీ,రాజు,ఎస్‌సి పెద్దన్న,వెంకటేష్, కేశప్ప, శీన, మైలసముద్రం చంద్ర, మీర్జాపురం గోపాల్ రెడ్డి, బాబు, నల్లమాడ శంకర, బుక్కపట్నం ఈడిగ రమణ, మాధవి, రాధ, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

బుక్కపట్నంరూరల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని వాల్మీకి మహర్షి ఆలయంలో జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి కుల పెద్దలు మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి అద్భుతమైన రామాయణాన్ని రచించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని, ప్రజలు ఆ మహనీయుని బాటలో నడిచి ధర్మబద్ధంగా జీవించాలని, సన్మార్గంలో నడవడమే వాల్మీకి మహర్షికి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ సందర్భంగా వెండి రథంపై ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి చిత్రపటానికి బుక్కపట్నం పురవీధులలో తప్పెట్లు, తాళాలుతో ఆనందోత్సాహాల మధ్య వాల్మీకి జయంతి నిర్వహించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

వాల్మీకి మహర్షి జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

వృద్ధులకు వస్త్రాల వితరణ: మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో ఆదివారం వాల్మీకి నాయకులు గ్రామ సర్పంచ్ నాగమణి, కేశవ, కుండ్ల కిష్టయ్య, రఘులు సంయుక్తంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీ కి సోదరులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కొత్తకోట గ్రామంలో వైఎస్‌ఆర్‌సిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి బిట్రకుంటపల్లి గ్రామానికి చెందిన కుండ్లకిష్టయ్య ఆధ్వర్యంలో వయో వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, కొత్తకోట ఎంపిటిసి హర్షవర్ధన్ రెడ్డి, సరనంపచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పల్లెపల్లెకు ఉచిత ఆరోగ్య శిబిరాలు

- నెరళకుంటే నాగేంద్రకుమార్

పావగడ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పావగడ తాలూకాలోని ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని భావించి ప్రతి పల్లెలోనూ ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు సమాజ సేవకుడు నెరళకుంటె నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. ఆదివారం నిడిగల్ హోబిళిలోని మంగళవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని మారుమూల ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. బెంగ ళూరుకు చెందిన నమ్మ ఆసుపత్రి డాక్టర్ భరత్ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే తాలూకాలోని నాలుగు హోబిళిలోను నాలుగు ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించామని ఇక నుంచి పంచాయితీ స్థాయిలోనూ పల్లెపల్లెకు కూడా ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజ సేవ చేయాలనే సంకల్పంతో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా కూడా చేశానన్నారు. కార్యక్రమంలో మాజీ టిపి మెంబర్ జగన్నాథ్, లెక్చరర్ జానకీ రామ్, బసవరాజ్, జయరాం, బిఎస్పీ మంజునాథ్, నర్సెగౌడ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగేంద్రకుమార్

వీరభద్ర స్వామి వేడుకలు ముగింపు

అగళి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని మధూడి వీరభద్రస్వామి వేడుకలు ఈ రోజుతో ముగిశాయి. అగ్నిగుండంతోపాటు రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో అలంకరించడంతోపాటు నియమ నిబంధనలతో వేడుకలు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వీరభద్రస్వామి రథోత్సవానికి విశేష సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ వేడుకలు ధర్మకర్త రాజారావు, యజమానురాలు సిద్దగంగమ్మ, మఠాధిపతులు 12 కైవాడస్తులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామిని అలంకరించిన దృశ్యం

రామకృష్ణారెడ్డి హత్య హేయమైన చర్య

రొద్దం, అక్టోబర్ 9 (ప్రభాతవార్త)

హిందూపురం మాజీ వైఎస్‌ఆర్ సీపీ సమన్వయ కర్త రామకృష్ణారెడ్డిని దారుణంగా చంపడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండిస్తున్నామని.. అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని రొద్దం మండలం ఎంపిపి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రొద్దం ఎంపిపి చంద్రశేఖర్ విలేకర్లతో మాట్లాడారు. దారుణ హత్యకు గురైన హిందూపురం మాజీ సమన్వయ కర్త రామకృష్ణారెడ్డి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వ్యక్తి అని.. మంచి మనస్సున్న నిరాడంబరుడు ప్రజాదారణ ఉన్న మంచి వ్యక్తిని రాజకీయ కుట్రతో దారుణంగా చంపడం బాధకరమన్నారు. ఇలాంటి వ్యక్తి హత్య చేయడం హిందూపురంలో పార్టీకి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా హత్యకు గురైన రామకృష్ణారెడ్డి ఆత్మ శాంతి కలుగాలని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వైసీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

ధర్మవరం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల మిలాద్ ఉన్ నబి కమిటీ ఆధ్వర యలో ఆదివారం ఉదయం మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్ నాగరాజులు పాల్గొన్నారు. ముందుగా దర్గాలో ప్రత్యేక పూజలు చదివింపులు, ముతవల్లి పెద్దలు నిర్వహించారు. పట్టణ ముస్లిం సోదర, సోదరీమణులకు మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, కౌన్సిలర్లు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూలుసే మహ్మదీ శాంతిరాలీని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ పట్టణ పుర వీధుల గుండా నిర్వహించారు. వందలాది మంది ముస్లిం సోదర, సోదరీ మణులు ఈ శాంతి ర్యాలీలో పాల్గొని, తమ భక్తిని చాటుకున్నారు. భగవంతుని ప్రతిమ అయిన దర్గాను ప్రత్యేకంగా వాహనంలో ఏర్పాటు చేసి ర్యాలీ చేసిన వైనం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో టైన్ బ్యాంకు డైరెక్టర్ ఇనాయతుల్లా, కౌన్సిలర్లు గజ్జల శివయ్య, జిలాన్‌బాషా, వైస్‌ఆర్‌సిపి నాయకులు సుభాన్‌బాషా, ఉడుముల రామచంద్ర, కేశవరెడ్డి, మత పెద్దలు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

పుట్టపర్తి, అక్టోబర్ 09, ప్రభాతవార్త

రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలని ఆ సంఘం నాయకుడు గుడిసె సుబ్రమణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పుట్టపర్తిలోని సాయి అరామం నందు రజక సంఘం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజక అభివృద్ధి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమ్మన్న మాట్లాడుతూ, రజకులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. రజకులు చైతన్యవంతులై ఏకతాటిపైకి వచ్చి తమ కుల సంఘం అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ కులాన్ని ఎస్‌సి జాబితాలో చేర్చాలన్న పలు డిమాండ్‌లను తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సుబ్రమణ్యం, శంకర లింగప్ప, గోవిందు, సాయిరాం, శ్రీరాములు, నారాయణస్వామి, రుద్రప్ప, రవి, శ్రీనివాసులు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

అధిక వర్షాలతో తగ్గిన వేరుశనగ దిగుబడి

కనగానపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

కాయలను తూకం వేస్తున్న అధికారులు

మండలంలోని కోనేటి నాయుని పాళ్యం, మద్దెల చెరువు గ్రామాల్లో ఆదివారం మండల వ్యవసాయ అధికారి ఆదినారాయణ, మండల ఏఎస్ఓ రాజ కుమారి ఆధ్వర్యంలో వేరుశనగపంట కోత ప్రయోగాలు నిర్వహిం చారు. ఆగస్టు మొదటి వారంలోను సెప్టెంబర్ చివరి వారంలో వర్షాలు అధికంగా కురవడం వల్ల వేరుశనగ పంట దెబ్బతిని దిగుబడి బాగా తగ్గిందని అధికారులు అంచనా వేశారు. రైతులు పంట నష్ట పరిహ్యారం అందే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కెయన్ పాళ్యం సర్పంచు ముత్యాలమ్మ, అంజినప్ప, విఏఏలు శివప్ప, నాగభూషణ, లక్ష్మినారాయణ, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటరాముడు, రైతులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

చిలమత్తూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

స్వాతి

కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు కొడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో భాగంగా పాఠశాలకు చెందిన సాక్లెన్‌ఖ

03ATP09.qxd:03ATP09.qxd 10/10/22 11:20 PM Page 1

రామాయణ చరిత్రను లోకానికి తెలియజేసిన వ్యక్తి వాల్మీకి - టీడీపీ నాయకులు

వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

వేటగాడుగా తన జీవితాన్ని ప్రారంభించి రామాయణ చరిత్రను లోకానికి తెలియజేయాలని..సమాజంలో ఒక మహిళగాని పురుషుడు గానీ ఎలాంటి విలువతో వుండాలి అని సీతాదేవి రాముడు జీవిత విశేషాలను, వాల్మీకి రచించి మహర్షిగా నిలిచిపోయాడని టీడీపీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని పెద్దఎత్తున సంబరాలను నిర్వహించారు. నగర తెలుగు దేశం పార్టీ కార్యకర్తలతో కలిసి నగరంలోని మున్నా నగర్ కూడలిలో ఉన్న వాల్మీకి విగ్రహానికి అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ ప్రభాకర్ చౌదరిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. కుల ప్రధానం కాదని, జ్ఞానమే ముఖ్య మని నిరూపించారన్నారు. వాల్మీకులైనా, బోయలైనా తమ హక్కులను, అణగా రిన వర్గాల వారు అయినా ప్రభుత్వ పథకాలను సాధించుకునేందుకు విద్యా వంతులు కావాలని హితవు పలికారు. మేధాశక్తి, ఆలోచన శక్తి, జ్ఞానం, పట్టుదల ఏ ఒక్క వర్గానికో సంబంధించినవి కావని, వాల్మీకి నిరూపణ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ కూడా కులాన్ని బట్టి, వ్యక్తిత్వాన్ని అం చనా వేసే దౌర్భాగ్య రాజకీయ నాయకులలో ఉంది అన్నారు. నా కులం నా మతం అనే సంకుచిత భావాలను వదిలి ఎదగాలనే ఆశయం ఇప్పటికైనా రావాలని అన్నారు. కులాలు, మతాల మధ్య గల అసమానతలను తొలగిం చేందుకు చదువు ఒక్కటే పరిష్కార మన్నారు. బోయ సంక్షేమాభివృద్ధికి గత తెలుగు దేశం ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు ఆదినా రాయణ, దేవళ్ల మురళీ జిల్లా తెలుగు దేశం అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, జిల్లా టిఎన్‌టియుసి జిల్లా అధ్య క్షులు మేకల వెంకటేష్‌గౌడ్, మాజీ కార్పోరేటర్లు విజయశ్రీరెడ్డి, రాధాదేవి, సరోజమ్మ, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కూచి హరి, బిసి విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి దాసరి శ్రీధర్, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ముక్తియార్, పోతుల నరసింహులు, శిరిశాల రాంబాబు, బొమ్మినేని శివ, పూల బాషా, జెఎం బా షా, నాగరాజునాయుడు, యన్‌బికె. నారాయణ స్వామి, చెరుకుతోట పవన్, వెంకటేష్, మనెమ్మ, శంకరమ్మ, సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఈద్ మిలాదున్నబి

అన్నదానంచేస్తున్న సర్పంచు పార్వతి

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదిన సందర్భంగ బుక్కరాయ సముద్రం పంచాయితీ పరిదిలోని గాంధీనగర్‌లో ఆదివారం మసీద్ వద్ద ముస్లీమ్ మతపెద్దలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతుఅల్లాహ్‌కు అత్యంత ప్రీతి పాత్రులైన ప్రవక్త ముహ మ్మద్,ఇస్లాం క్యాలెండర్‌లోని మూడో నెల రబీపల్ అవ్వల్ 12వ తేది సోమవారం 570 సంవత్సం మక్కా పెద్ద అయిన అబ్దుల్ ముతల్లబు కుమారుడు అబ్దుల్లా మరియు ఆమీనా కు సూర్యోదయానికి వేకువజామున మద్య ప్రవక్త జన్మించారని ఆయన పుట్టినరోజును అరబ్బీలో మిలాద్- ఉన్-నబీ అంటారు.అనంతరం మసీద్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచు పార్వతి, వైసిపా యకులు చాపలరమణ,గాంధీనగర్ ప్రసాద్, ముస్లీమ్ సోదరులు మసీద్ ముత్తువల్లి జిలాన్,నిస్సార్‌అహ్మద్, ఫారుక్,అల్లా భకాష్,జాకీర్,ఆటో జమురుల్లాతో పాటు తదితిరులు పాల్గొన్నారు.

ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాళలు వేస్తున్న మనేరి కొండమ్మ

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను పురస్కరించుకొని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో అత్యంత గణంగ నిర్వహించారు.ఈ సందర్భంగ పలువురు వాల్మీకులు మాట్లడుతు ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిన రామాయణ మహా కావ్యాన్ని రచించి కుటుంబ విలువలు గురించి పితృవాక్య పరిపాలన గురించి సోదరి బందం గురించి భార్య భర్తల బందం గురించి ఇలా ఉండాలని తెలియ జేసిన ఘనత వాల్మీకి గారిది అని ప్రస్తుతం జెనరేషన్‌వారిని రామాయణం చదివేలా అందులో నీతి తెలుసుకొని వాటిని జీవితంలో అలవరుచుకోవాలని తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మహిళ విభాగ కార్యదర్శి మనేరికొండమ్మ,పరమేష్ ,రాష్ట్ర బిసిసెల్ ప్రదాన కార్యదర్శి చంద్రమోహన్,కాలవ నారాయణస్వామి,చాపలరమణ, మాజి సర్పంచు అక్కులప్ప,ముసలన్న,తదితిరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

వాల్మీకిమహర్షి చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ.. రామా యణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలు పెంపొం దించుకోవాలని ఉన్నతమైన ఆద ర్శ భావాలను బోధించే మధుర కావ్యంరామాయణమని అటువంటి గొప్ప కావ్యాన్ని రుచించి యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకిమహర్షి గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం వచ్చిన ప్రజలకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంపై ఉంచి గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగించారు.

ఘనంగా కాన్సిరామ్ వర్ధంతి వేడుకలు

కాన్సిరామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 9 ప్రభాతవార్త

కాన్సిరామ్ 16వ వర్ధంతి వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా.రామచంద్ర, రాయలసీమ అధ్యక్షులు కార్యద ర్శిలు డాక్టర్ ఎస్.మాధవ రావు, ఎండి నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.గోవింద రాజులు, బహుజన ఉద్యోగ సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

గార్లదిన్నెలో ఘనంగా వాల్మీకి జయంతి

వాల్మీకి జంతి వేడుకలను నిర్వహిస్తున్న వాల్మీకిసోదరులు

గార్లదిన్నె, అక్టోబర్ 9 ప్రభాతవార్త

గార్లదిన్నె ఆదికవి రామాయణ సృష్టికర్త శ్రీవాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆదివారం గార్లదిన్నె వాల్మీకి సంఘం ఆధ్వర యలో మండల కేంద్రంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న వాల్మీకిమహర్షి విగ్రహానికి పూలమాలలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి వాల్మీకి సోదరులు తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ.. వాల్మీకిమహర్షి అందరికీ ఆరాధ్య దైవం అని అన్నతమ్ముళ్లు, భార్య, భర్తలు, స్నేహితులు, తండ్రి కొడుకుల బాంధవ్యాల గురించి స్పష్టంగా రామాయణంలో రాయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ రామాయణాన్ని చదవాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లూరు రామాంజినేయులు, బోయరవి, సూరి, నల్లప్ప, బిఎస్.రవి, సుంకన్న, వడ్లరాము, పుల్లన్న, రాము, రఘు, దాసరి ఓబులేసు, సిరివరం రామాంజి, ఓబులేసు, ఆంజినేయులు, గోపాల్‌తోపాటు పెద్ద ఎత్తున వాల్మీకి కుల పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా చమన్‌సాబ్ అభిమానుల ఆత్మీయ సమ్మేళన సభ

ఉమర్ ముక్తర్‌ను సన్మానిస్తున్న చమన్‌సాబ్ అభిమానులు

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మా నాన్న చమన్ సాబ్ ఆశయాలు కొనసాగిస్తానని చమన్ సాబ్ కుమారుడు ఉమర్ ముక్తర్ పేర్కొన్నారు. పెద్దవడుగూరు గ్రామంలో చమన్‌సాబ్ అభిమానుల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. సభకు ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చమన్‌సాబ్ కుమారుడు ఉమర్ ముక్తర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమర్ ముక్తర్ మాట్లా డుతూ.. మా నాన్న చమన్ దూదేకుల సంఘం కోసం ఎలా అయితే కృషి చేశారో.. నేను కూడా అదే బాటలో మా నాన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్క దూదేకుల కులస్తునికి అండగా ఉంటానన్నారు. అంతేకాకుండా దూదేకుల కులస్తులు రాజకీయంగా ముందుకు వచ్చి మన హక్కులను కాపాడుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్, జిల్లా యూత్ అధ్యక్షులు డి.కుళ్లాయిబాబు, వడుగూరు అధ్యక్షులు డి.దస్తగిరి, దూదేకుల సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్త జీవితం అనుసరనీయం

- రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్

పవిత్ర కేశ సందర్శన చేస్తున్న నదీంఅహ్మద్

అనంతపురం సిటీ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మహ్మద్ ప్రవక్త జీవితం అనుసరనీయమని రాష్ట్ర ఉర్దు అకాడమీ జీవితం అనుసర నీయమని రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్ పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని రెండవ రోడ్డు సహబుద్దీన్ సమీదులో ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పవిత్ర కేశ సందర్శన అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశ సందర్శన గొప్పదనాన్ని కమిటీ సభ్యులు ఆయనకు వివరించారు. ప్రతి ఒక్కరూ జాలి, దయ, కరుణ, దాన గుణాలు కలిగి ఉండాలని మహ్మద్‌ప్రవక్త మాన వాళికి బోదించారని, వాటిని ఆచరించినప్పుడే వారి జీవితానికి సార్థకత చేకూ రుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చదివిన పాఠశాలకు చెరగనిముద్రవేసిన పూర్వ విద్యార్థులు - సమ్మేళనలో గురువులకు సన్మానం

పూర్వ విద్యార్థుల కళయిక

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

విద్యాబుద్ధులను నేర్పించి జీవితాలను చక్కదిద్ది సమాజంలో గుర్తింపు తెచ్చిన చదువు,చదువుకున్న పాఠశాలకు విద్యనేర్పిన గురువులను మరవరాదంటూ పూర్వ విద్యార్థుల సమ్మేళనలో విద్యార్థులవెల్లడి, ఆదివారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1997 -98 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు 25సం వత్సరాల సిల్వర్ జూబ్లీ సమ్మేళన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల పూర్వ ఉపాధ్యాయులైన రామప్ప, బాలకృష్ణ, ఆంజనేయులు, చెన్నప్ప, సుశీల తో పాటు ప్రస్తుత ఉపాధ్యాయులు సుమంగళి, పిడి గోపాలిరెడ్డి, దివాకర్‌రెడ్డిని సన్మానిం చారు.పాఠశాల ముఖ ద్వారం మూడు లక్షల వ్యయంతో అత్యాధునిక రాతి తోరణం నిర్మించి వాటిని ప్రారంబించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లడుతు ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తామని హామి ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు ఎల్లపుడు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రస్తుత జడ్పిటీసి నీలం భాస్కర్, హేమ కుమార్, సుబ్బిరెడ్డి, మురళి, తాతయ్య,శివ,ఎర్రిస్వామి, జలజాక్షి, రేవతి, గాయత్రి, రామచంద్రరెడ్డి, తదితిరులు పాల్గొన్నారు.

రామయాణాన్ని రచించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి - ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

వాల్మీకి జయంతి వేడుకలు దృశ్యం

రాప్తాడు, అక్టోబ్ 9 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని వాల్మీకి సోదరులు ఆధ్వర్యంలో వైస్ ఎంపిపి బోయ రామాంజినేయులు అధ్యక్షతన మండల కేంద్రం నందు బైక్ ర్యాలీ నిర్వహించి వాల్మీకి జయంతి వేడుకలు ఘన ంగా నిర్వహించారు. మండల కేం ద్రం నందు బస్టాండ్ సమీపాన నూతనంగా నిర్మించిన వాల్మీకి భవనంలో వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి జయంతి అధికారికంగా జరపుకోవడం సంతోషకరమన్నారు. వాల్మీకుల అభి వృద్ధి కోసం ప్రభుత్వం కార్పొ రేషన్లు, ఫెడరేషన్లు ఏర్పాటు చేసిందన్నారు. రామాయణం రచించిన వాల్మీకి ఆదికవిగా గుర్తింపు పొందారన్నారు. మన సంస్కృతిని వాల్మీకి లాంటి కవులు ఇతిహాస కావ్యాల్లో నిక్షిప్తంగా చేశారన్నారు. అదే విధంగా వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చాలని తెలిపారు. మహర్షి వాల్మీకి రామాయణం ద్వారా ప్రతి మనిషి ఏలా ప్రవర్తించాలో ప్రంచానికే తెలియజేశారన్నారు. అన్నదమ్ముల అనుబంధం ఎలా ఉండాలి లాంటి విషయాలను రామాయణంలోని పాత్రల ద్వారా మానవాళికి అందించారన్నారు. త్వరలోనే వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చోటు దక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు తదితర్రులు పాల్గొన్నారు.

మదిగుబ్బలో మహిళ ఆత్మహత్య

ఆత్మకూరు ఆక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని మదిగుబ్బ గ్రామానికి చెందిన మానస (20)సం, అనే మహిళ ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడిందని స్థానిక యస్ఐ శ్రీనివాసులు తెలియజేశారు.ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ బాలరాజు, మానస భార్య,భర్తలు,వీటి మధ్య చిన్నపాటి మనస్పర్థలు ఏర్పాడాయని,భర్త గొర్రెల వద్దకు వెళ్లడంతో ఇంటిలో తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. కేసు దర్యాప్తు చేస్తామని యస్ఐ తెలిపారు.

అండర్ 14 రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో సత్యసాయి జిల్లా బాలికల హవా

బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

నెల్లూరు జిల్లాలో 8, 9 తేదీల్లో జరిగిన అండర్-14 బాల, బాలికల రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు జరిగాయి. అందుకు ఫైనల్‌లో సత్యసాయి, కడప బాలికల జట్లు తలపడగా కడప జట్టు 4 ఓవర్లలో 3 వికెట్ కోల్పోయి 28 పరుగులు సాధించింది. జట్టు ఆల్ ఔట్ అయింది. బ్యాటింగ్ దిగిన సత్యసాయి జిల్లా జట్టు 3 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 30 పరుగులు సాధజంచి అండర్ 14 రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. 2వ స్థానంలో కడప జట్టు నిలిచింది. ఇందు కుగాను గెలుపు పొందిన సత్యసాయి జట్టును రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషణ్ జనరల్ సెక్రెటరీ ఆర్.డి.ప్రసాద్, క్రీడాకారులను అభినందించారు. బహుమతి ప్రధానం చేశారు. అలాగే సత్యసాయి జిల్లా సెక్రెటరీ కుళ్లాయప్పనాయక్, క్రీడాకారులను అభినందించారు. జట్టు విజయం సాధించ¨డానికి కారణం అయిన సత్య సాయి జిల్లా బాలికల జట్టు కాపీటిన్ శ్రీవి ద్యను బెస్ట్ ఆల్‌రౌండర్‌గా గుర్తించే తనకు ఆర్‌డి.ప్రసాద్, రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసో షి యేషన్ జనరల్ సెక్రెటరీ ట్రోఫీను శ్రీ విద్యకు అందించారు.

జష్నే ఈద్ మిలాద్ ఉన్ నబి

శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మహ్మద్ ప్రవక్త జన్మదినంను పురస్కరించుకుని తెహరికె ఫైజాన్ ఉమర్ ఫరూఖ్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని నిర్వహించారు. రెండవ రోడ్డులోగల బహావుద్దీన్ మస్జీద్‌లో ముహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశమును ప్రజల సందర్శనార్తం ఉంచారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రదర్శించారు. ప్రదర్శనకు వచ్చిన భక్తాదులకు కమిటీ వారు ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్‌బాషా, ఉర్దు అకాడమి చైర్మన్ నదీం అహ్మద్, స్థానిక కార్పోరేటర్ చంద్రమోహన్‌రెడ్డి, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మసీదు ముతవల్లి ఫరీదుద్దీన్, సెక్రెటరీ పర్వీష్, ట్రెజరర్ షబ్బీర్ అహ్మద్, హసన్‌రాజా, హబీబ్, హుస్సేన్, సమీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి క్రిస్టియన్ ఆధ్వర్యంలో పాస్టర్‌లకు సన్మానం

పాస్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పాస్టర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం టిడిపి క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో పాస్టర్లను టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాస్ ఘనంగా సన్మానించారు. స్వామి దాస్ మాట్లాడుతూ..ఈ లోకంలో పాస్టర్ అనగా దైవ సేవ కుడైనవాడు ఈ భూమి మీద ఈ సమాజంలో లేకపోతే ఈ ప్రపంచం ఇప్పుడు ఉన్న దానికన్నా బహు ఘోరంగా ఉండేదని, ఈ ప్రపంచంలో కోట్లాది ప్రజలు ఉన్న దైవ సేవకుడు వారి మధ్య లేకపోతే ఈ ప్రపంచం అక్రమాల తో నాశనం అయ్యేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ సామ్యూల్ శ్రీ నివాస్, రెవ డా.పాస్టర్ కృపదాస్, పాస్టర్ దాస్, పాస్టర్ మనిషే పాల్గొన్నారు.

ఘనంగా పాస్టర్స్ దినోత్సవం

కేక్‌ను కట్ చేస్తున్న పాస్టర్లు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ప్రపంచ పాస్టర్స్ దినోత్సవం సందర్భంగా దేవుని పిలుపుకు లోబడి పరిచర్య ప్రారంభించి, నిందలు అవమానములు భరించి, ఆకలిని, దు:ఖము ముఖంలో కనబడకుండా నిత్యం దేవుని రాజ్యసువార్తను ప్రకటిస్తూ. నిత్య జీవితములోకి అనేక మందిని నడిపిస్తూ.. మన కోసము మన కుటుంబం కోసం, మన రాష్ట్ర, దేశ, ప్రపంచ ప్రజల రక్షణ కోసం నిత్యం దేవునిని ప్రార్థిస్తూ మన దైవ జనులను గౌరవిస్తూ, రెమ చర్చ్ సంఘ కాపరి రెవరెండ్ పాస్టర్ మనషె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా సంఘంలో ప్రపంచంలోని దైవజనులు అందరి కొరకు ప్రత్యేక ప్రార్తనలు చేయించారు.

ఘనంగా మిలాద్ ఉన్‌నబి వేడుకలు

ఆత్మకూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ఆత్మకూరు మండలంలో ఆది వారం ముస్లీం సోదరులు ఘ నంగా మీలాద్ ఉన్ నబి వేడు కలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ముస్లీం సోదరులు పట్టణ పురవీధుల గూండా ర్యాలీ నిర్వ హించారు.ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త దాతృత్వం,కరుణ ధార్మిక చింతన,సర్వ మానవాళి ఐక్య మత్యా న్ని,అకాంక్షించారని పేర్కొన్నారు. మానవాళిని ధర్మ,సత్య మార్గమార్గంలో నడుసుకొనేల ప్రవక్త ప్రభోధించా రన్నారు.మహమ్మద్ ప్రవక్త రసూల్ అల్లా సల్లల్లాహు అలైహి వసల్లం జన్మించిన రోజును ముస్లీం సోదురులు మీలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ నిజాయితీ

అనంతపురం క్రైం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం టౌన్‌లోని కలెక్టర్ ఆఫీసు ముందర లోకేశ్వరరావు అను ఆటో డ్రైవర్‌కు ఒక పర్సు దొరికింది. పర్సును గమనించగా అందులో 2110 రూపాయలు డబ్బు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, ఆర్‌సి, ఏటిఎంకార్డు, పాన్ కార్డు, ఒరిజినల్ ఉండడం చూసి సదరు ఆటో డ్రైవర్ నిజాయితీతో అనంతపూర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో అందజేయగా అతని నిజాయితీని అభినందించి బాధితుని వివరాలు రూరల్ పోలీసులు కనుక్కొని ఓబులపతి తలుపూరు గ్రామం ఆత్మకూరు మండలంని పిలిపించి తను పోగొట్టుకున్న పర్సును 2110 నగదును తదితరాలను ఇచిచ నిజాయితీగా వ్యవహరించిన ఆటో డ్రైవర్ లోకేశ్వర్‌రావును అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పెంపు పట్ల జేడీఎస్ కార్యకర్తల హర్షం

జేడీఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మీనళ్లి తాయన్న నేతృత్వంలో సంబరాలు జరుపుకుంటున్న జేడీఎస్ కార్యకర్తలు

బళ్లారి, అక్టోబర్09, ప్రభాతవార్త ; రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సముదాయాల రిజర్వేషన్ ప్రమాణశాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచిన నేపథ్యంలో ఇందుకు సుదీర్ఘకాలంగా దీక్షకు బైఠాయించి పోరాటం జరిపిన వాల్మీకి గురుపీఠం స్వామిజీ ప్రసన్నానందపురికి జిల్లా జేడీఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆదివారంనాడు స్థానిక రాయల సర్కిల్‌లో జిల్లా అధ్యక్షుడు మీనళ్లి తాయన్న నేతృత్వంలో వందలాది మంది పార్టీ కార్యకర్తలు, మాజీ సీఎం కుమారస్వామి, వాల్మీకి పీఠం స్వామిజీ చిత్రపటం బ్యానర్‌కు క్షీరాభిషేకం చేసి జైజై నినాదాలు చేశారు. ఇదే సందర్భంలో బాణసంచా పేల్చి పరస్పరం మిఠాయిలు పంచుకుని ఆనందోత్సాలు జరుపుకున్నారు. స్వామిజీ నిరంతర పోరాటం ద్వారా సర్వపక్షాల సభలో మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి.కుమారస్వామి మహత్తర పాత్ర వహించి రిజర్వేషన్ శాతాన్ని పెంచేందుకు కారణమయ్యారని మీనళ్లి తాయన్న మీడియా ప్రతినిధులకు తెలిపారు. రిజర్వేషన్ పెంచడానికి ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి స్వామిజీయేనని, ఇతర ఏ పార్టీ వారు కారణం కాదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీవర్గాల ప్రజల విజయమని చెప్పారు. ఈ సంద ర్భంలో జేడీఎస్ జిల్లా నాయకులు మున్నాభాయ్, బండేగౌడ, మహిళా జేడీఎస్ అధ్యక్షురాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను ఎంపొందించుకోవాలి

- జిల్లా ఎస్పీ ఆదేశాలతో వాల్మీకి జయంతి వేడుకలు

వాల్మీకి చిత్రపటానికి పూల మాల లు వేసి నమస్కరిస్తున్న ఇ.నాగేంద్రుడు

అనంతపురం క్రైం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్క రూ మానవతా విలువలను పెంపొందించుకోవాలని అదనపు ఎస్పీ ఇ.నాగేం ద్రుడు ఆకాంక్షించారు. జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాలతో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీవాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. శ్రీ వాల్మీకి మహర్షి చిత్రఎటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అని అన్నారు. అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, ఆర్ఎస్ఐలు రాజశేఖర్‌రెడ్డి, ప్రదీప్‌సింగ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో జరుగుతున్న సిపిఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున

04ATP09.qxd:04ATP09.qxd 10/10/22 11:11 PM Page 1

వాల్మీకుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, అక్టోబర్ 09, ప్రభాతవార్త

వాల్మీకుల అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని బుక్కపట్నం రహదారిలో వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పుట్టపర్తిలో వాల్మీకుల కొరకు కమ్యునిటీ భవనం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. వాల్మీకులు ఎస్‌టి రిజర్వేషన్ కొరకు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారని, వారికి తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా కొత్తచెరువు వాల్మీకి సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వాల్మీకి మరియు గౌతమ బుద్ధుని ప్రతిమలను అందించి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తు భోజనవసతులను వాల్మీకులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటపుడా ఛైర్పర్సన్ లక్ష్మినరసమ్మ, గంగాద్రి, అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, సర్పంచ్ రాధానాగ రాజు, వైస్ఎంపిపి బోయ గంగరాజు, ఎ ాదయాత్ర శంకర్, వైస్ సర్పంచ్‌లు కేశవ, యుగంధర్, నారేపల్లి సర్పంచ్ సూర్యప్రకాష్, బేల్దారి ఎల్లప్ప, ఆవుల రాము, అశోక్, శ్యాం పరం ఆంజనేయులు, చింతకాయల శ్రీరాములు, ప్రభావతమ్మ, డీలర్ మారుతి, సాయినగర్ పోతన్న, కాంట్రాక్ట్ లక్ష్మినారాయణ, దాల్‌మిల్ సూరీ, డాక్టర్ లక్ష్మిన రసింహారెడ్డి, వడ్డె పాపన్న, సర్పంచ్‌లు నరేందర్‌రెడ్డి, అలావేల మ్మ, నరసింహారెడ్డి, మోహన్, చింతకాయల కిష్టప్ప, కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వాల్మీకి చిత్రపటం, గౌతమ బుద్ధ ప్రతిమలను అందిస్తున్న దృశ్యం

ప్రతి గడపకు సంక్షేమఫలాలు అందించిన ఘనత వైసీపికే దక్కుతుంది : మంత్రి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 09 ప్రభాతవార్త,

ప్రతి గడపకు సంక్షేమఫలాలు అందించిన ఘనత వైసీపికి దక్కుతుందని స్త్రీ,శశుసంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు.మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన గడప గడపకు వైసీపి కార్యక్రమంలో భాగంగా హాజరైన మంత్రికి నాయకులు,ప్రజలు ఘనస్వాగతం పలికారు ప్రతి గడపకు తిరిగి ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమఫలాలను అడిగి తెలుసుకొన్నారు.ప్రజలకు గడపగడపకు వాలెంటీర్లద్వారా అందుతున్న సంక్షేమఫలాలు ఏప్రభుత్వం అందించలేదని అన్నారు.చెప్పిన సమయానికి సంక్షేమఫలాలు అందించిన ఘనత వైసీపి ప్రభుత్వం మన సీయం జగన్‌కే దక్కుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి,జడ్‌పిటీసి ప్రభావతి,ఏడిసీసి బ్యాంక్ డైరెక్టర్ రామాం జినేయులు,జిల్లా ప్రచారకమిటి కార్యదర్శి అశోక్‌రెడ్డి,వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి ,ఎంపిటీసి రేణుకమ్మ,సర్పంచ్‌లు శెట్టిగారి మంజు నాథ, అదినారాయణ రెడ్డి, యస్‌సియల్ దేవీపుత్ర, ప్రతాప్ రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటానాయక్, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సంక్షేమఫలాలు వివరిస్తున్న మంత్రి

పీఏబీఆర్ నుండి దిగువకు నీటి విడుదల..!

-3 క్రస్టు గేట్లు ఎత్తి 4వేల క్యూసెక్కుల నీరు నదిలోకి -పెన్నహోబిళం బిడ్జివద్ద మళ్లీ పెరుగుతున్న వరద

ఉరవకొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్) నుండి ఆదివారం దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. ఎగువనున్న పేరూరు డ్యాం, హంద్రీనీవా లింకు కాలువ, వాగు నుండి పీఏబీఆర్‌కు 3,000 క్యూసెక్కుల నీరు వస్తుండటంతో అధికారులు డ్యాం భద్రత దృష్ట్య 3 క్రస్టు గేట్లు ఎత్తి 4,000 క్యూసెక్కుల నీటిని దిగువన నదిలోకి వదులుతున్నారు. ప్రస్తుతం డ్యాంలో 5.38 టీఎంసీల నీరు నిలువ ఉండగా క్రస్టు గేట్లు ఎత్తి 4,000 క్యూసెక్కులతోపాటు విద్యుత్ ఉత్పత్తి అనంతరం మరో 1,600 క్యూసెక్కుల నీటిని నదిలోకి వదులుతున్నారు. డ్యాం నుండి తాగునీటి పథకాలకు 55 క్యూసెక్కుల నీరు, కుడి కాలువకు 670 క్యూసెక్కుల నీరు వెళుతుండగా డ్యాం మొత్తం నుండి 6,340 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో కొనసాగుతోందని అధికారులు తెలిపారు. కాగా దిగువకు నీటిని విడుదల చేయడంతో మండల పరిధిలోని పెన్న హోబిళం సమీపం లో గల కొత్త బిడ్జీవద్ద మళ్లీ నీటి ఉద్ధృతి క్రమేపీ పెరుగుతోంది. అక్కడున్న గంగమ్మ తల్లి ఆలయంవద్దకు నీరు చేరుతోంది. పీఏబీ ఆర్ నుండి వదిలిన నీరు గార్నదిన్నె మండలంలోని ఎంపీఆర్‌కు వెళుతోంది.

పీఏబీఆర్ గేట్లు ఎత్తి నుండి దిగువకు నీటిని వదులుతున్న దృశ్యం

మంచోన్ని పాట్టన పెట్టుకున్నారు

- రామకృష్ణారెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి, అక్టోబర్ 09, ప్రభాతవార్త

హిందూపురం వైసిపి నాయకుడు చాలూరు రామకృష్ణారెడ్డి మంచివాడని, అలాంటి అతన్ని దుర్మార్గంగా పొంటన పెట్టుకున్నారని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆదివారం హిందూపురం ఆయన భౌతికకాయానికి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, జరిగిన సంఘటనగురించి వివరా లను అడిగి తెలుసుకున్నారు.

ఆయనకుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, హత్యకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించడం జరు గుతుందన్నారు. 2014 ఎన్నికల్లో హిందూపురం పార్లమ్ఎంట్ వైసిపి అభ్య ర్థిగా తనకు అవకాశం దక్కినప్పుడు తనకు, పార్టీకి రామకృష్ణారెడ్డి మద్దతుగా నిలిచిన విషయాన్ని గుర్తు చేసు కున్నారు. తనకు రామకృష్ణారెడ్డి ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకొని, సౌమ్యుడు, వినయశీలి అయిన రామకృష్ణారెడ్డి హత్య దారుణమన్నారు. ఈ సందర్భంగా తనతో పాటు వైసిపి రాష్ట్ర నా యకుడు చవ్వా రాజశేఖర్ రెడ్డిలు రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యేదుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, చవ్వారాజశేఖర్‌రెడ్డిలు

వాల్మీకి జీవితం ఆదర్శప్రాయం - పరిటాల శ్రీరామ్

వాల్మీకి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

వాల్మీకి జీవితం ఆదర్శప్రాయమని తెలుగు దేశం పార్టీ ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకి జయంతిని పురస్కరించుకుని అనంతపురంలోని ఆయన స్వగృహంలో వాల్మీకి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అని అన్నారు. అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే

అగళి,

అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆది కవి లోకానికి రామాయణాన్ని రచించి వారి అడుగు జాడల్లో నడిచే విధంగా చర్యలు తీసుకున్నా రని, వారి అడుగు జాడల్లో నడవాల్సిన అవసరం మనంద రిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మహేంద్ర, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, సర్పంచులు రంగయ్య వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

మార్క్ హార్ట్ ఇన్సిట్యూట్ ఆసుపత్రిని ప్రారంభించిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆసుపత్రని ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు

అనంతపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలోని సాయినగర్ 1 క్రాస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మార్క్ హార్ట్ ఇన్సిట్యూట్ ఆసుపత్రిని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ మహ్మద్ వసీంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. నిర్వహకులు డాక్టర్ రాకేష్‌నాయక్‌ను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, అమర్, మహేష్, మిల్టన్, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

రామకృష్ణారెడ్డి హత్య తీవ్రబాధాకరం - ఎంఎల్‌సి ఇక్బాల్

హిందూపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

హిందూపురం వైసిపి నేత చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యకు గురికావడం తీవ్ర బాధాకరమని పార్టీ ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే డిఐజి, ఎస్‌పిలతో తాను మాట్లాడానని హంతకులను ఎట్టి పరిస్థితుల్లో వెంటనే పట్టుకుని చట్టం ముందు ప్రవేశపెట్టాలని తాను కోరినట్లు చెప్పారు. చట్టం తన పని తాను చేసుకపోతుందని ఇందుకు ఎవరూ అతీతంకాదన్నారు. కాగా తన తండ్రికి ఆరోగ్య పరిస్థితి విషమంగా వుండడంతో రెండు రోజుల క్రితం కర్నూల్‌కు ఎంఎల్‌సి వెళ్లారు. అక్కడి నుండే వీడియో సందేశం ద్వారా రాము హత్యపై ఆయన స్పందిస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢసంతాపం వ్యక్తం చేశారు.

అంగరంగవైభవంగా శ్రీవారి రథోత్సవం

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీచింతల వేంకటరమణస్వామి బ్రహోత్స వాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్న ం స్వామివారి రథో త్సవం అంగరంగవైభవంగా జరిగిం ది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై టెంకాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ రథోత్సవం గాంధీకట్ట సర్కిల్ నుండి ప్రారంభమైంది. భాజాబజంత్రీలు, మేళతాళాల మధ్య రథోత్స వం వేలాది మంది భక్తుల నడుమ మెయిన్‌బజార్ మీదుగా శ్రీఅభయా ంజనేయస్వామి విగ్రహం వద్దకు చేరుకుని తిరిగి గాంధీకట్ట వద్దకు చేరుకుంది. రోడ్డు వెంబడి భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు, వృద్దులు రథం లాగేం దుకు ముందుకు వచ్చారు. రథో త్సవంసాగే వీధుల్లో ఇళ్ల ముందు మహిళలు రంగవల్లులతో స్వాగతం పలికారు. ఉత్సవానికి హాజరైన వారు రథంపై పూలు చల్లుతూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గోవింద నామస్మ రణతో పురవీధులు మారుమ్రోగాయి. రథోత్సవం సందర్భంగా డిఎస్‌పి విఎన్‌కె చైతన్య పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ సుబ్రమణ్యం, సభ్యులు నాగిశెట్టి సంజన్న, భూమా హరి, కనకాద్రి లక్ష్మీదేవి, మద్యాల లత, సందేపాకుల రమాదేవి, మల్లెల నారాయణమ్మ. అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, చైర్మన్ బాణా, భక్తులు

రథోత్సం నిర్వహిస్తున్న దృశ్యం

వాల్మీకి బోయలను విస్మరించిన వైసిపి ప్రభుత్వం

- జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య

అనంతపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

వైసిపి ప్రభుత్వం వాల్మీకి బోయలను విస్మరించిన జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకి జయంతిని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాల్మీకి బోయలకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తోనే వాల్మీకి బోయల కోరిక ఎస్‌టి సాధన సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర అధ్యక్షులు పొదిలిబాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, రాప్తాడు ఇన్‌చార్జ్ సాకే పవన్‌కుమార్, జిల్లాప్రధాన కార్యదర్శి నాగేంద్ర, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి.

ర్యాలీ నిర్వహిస్తున్న జనసేన పార్టీ నేతలు

వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఆదివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకుని ముస్లింసోదరులు పట్టణంలో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సిద్దిబాష దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. పక్కీరుల జల్సాల మధ్య అంగరం గవైభవంగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో డివైడర్ మధ్యన ఏర్పాటు చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

శాంతిర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

మౌలానా అబుల్ కలాంఆజాద్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

వాల్మీకుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతా - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త

దశాబ్దాలుగా వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక వినతి పత్రం ద్వారా తనకు అందిస్తే వాటిని యధాతథంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వాల్మీకులకు హామీ ఇచ్చా రు. ఆదివారం వాల్మీకి జయంతిని పురస్కరించు కొని స్థానిక సాయి అరా మంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతి థులుగా జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వాల్మీకి జయంతిని ఎంతో ఘనంగా నిర్వహిస్తుంటే దానిని కూడా కొందరు రాజకీయ రంగుపులిమి బహిష్కరించడం తగదన్నారు. సమ స్యల సాధనకు మాట్లాడుకొని పరిష్కరిం చుకోవాలే తప్ప వాల్మీ కి మహర్షి జయంతినే బహిష్కరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నిం చారు. వాల్మీకులందరూ ఐకమత్యంతో సమస్యలను ఎదుర్కొ వాల్సిన అవసరం ఉందని, వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓ వినతిపత్రం ద్వారా తనకు అందిస్తే తానే ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు. గత ప్రభుత్వం వాల్మీకుల కోసం చేసింది ఏమీలేదన్నారు. అయితే ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో రాజకీయంగా వాల్మీకులకు పెద్దపీట వేయడం జరిగిందని, వాల్మీకుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. వాల్మీకీ నేతల విన్నపం మేరకు జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో వాల్మీకిభవనం, కమ్యునిటీ హాలు నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించే విధగా అధికారులను ఆదేశిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా వాల్మీకి సంక్షేమ సంఘం అధ్యక్షులు గెనికాని గంగాద్రి, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు కమిటీ ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, పాదయాత్రశంకర్, సర్పంచ్‌లు ప్రకాష్, లింగమూర్తి, సిద్ధరాం పురం కేశప్ప, జైశంకర్, కర్ణాట కనాగేపల్లి ఒ.రామచంద్ర, వైసిపి నాయకులు కౌన్సిలర్ భర్త శంకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణప్ప, మాజీ ఉపసర్పంచ్ ఆకుల నరసింహులు, ఆదినారాయణలతోపాటు పలువురు వాల్మీకి నేతలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తదితరులు

బళ్లారిలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి ఆచరణ

బళ్లారి, అక్టోబర్09, ప్రభాతవార్త ; నగరంలోని వాల్మీకిభవన్‌లో ఆదివారంనాడు మహాదార్శనికుడు, ఆదిపురుషుడు మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, జిల్లాధికారి పవన్‌కుమార్‌మాలపాటి, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌లు వాల్మీకి విగ్రహానికి పుష్పాంజలితో నివాళులు అర్పించారు. భారతదేశ ప్రజలు పూజిస్తున్న అతిగొప్ప సత్పురుషుల్లో మహర్షి వాల్మీకి ఒకరని, రామాయణంలాంటి మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించి ప్రజలకు ధర్మబోధ చేశారని ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఇదే సందర్భంలో రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర వాల్మీకి తత్వ సిద్ధాంతాలను, ధర్మబోధనలను ప్రతిఒక్కరు జీవితంలో అలవర్చుకోవాలని, రామాయణం మహాకావ్యం ద్వారా ధర్మపరిరక్షణ ఏమిటో జనబాహుల్యానికి తెలిపిన మహావ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంలో మేయర్ ఎం.రాజేశ్వరి, కర్ణాటక రాష్ట్ర జౌళి అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు జి.విరుపాక్షగౌడ, జెడ్పీ సీఈఓ లింగమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ డా.ఆకాష్‌శంకర్, ఏడీసీ మంజునాథ్, మహానగరపాలికె కమిషనర్ రుద్రేష్, తహసీల్దార్ విశ్వనాథపాల్గొన్నారు.

సమస్యల వలయంలో పామిడి

- త్రాగునీటికి కటకట.. సౌకర్యాలు అంతంత మాత్రమే - లోపించిన పారిశుద్ధ్యం.. అస్థవ్యస్థంగా మారిన డ్రైనేజీ - అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే..? - నేడు పామిడిలో ప్రారంభం కానున్న గడప గడపకు మన ప్రభుత్వం

పామిడి, అక్టోబర్ 09 ప్రభాతవార్త

వస్త్ర వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా గుర్తింపు పొందిన పామిడి పట్టణం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. కనీస సౌకర్యాలు కరువై ప్రజలు అల్లాడుతున్నారు. లోపించిన పారిశుద్ధ్యం.. అస్థవ్యస్థంగా మారిన డ్రైనేజీ కాలువలు ఎక్కడచూసినా రోడ్లుపైనే మురుగునీరు పొంగిపొర్లుతుం డటం.. ధుర్వాసన వెదజల్లుతుండటం.. దోమలు విజృంభిస్తుండటం.. త్రాగు నీటి సరఫరా నిలిచిపోయి అంతంత మాత్రంగానే సరఫరా జరుగుతుండటం ఫలితంగా పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందం గా తయారైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో ఆక్రమ ణలు పెరిగిపోయాయి. పెద్దకాలువ, గంగిరెడ్డి కాలువలు సైతం ఆక్రమణల పర్వానికి కనుమరుగవుతుండటం ప్రధాన రహదారి బిసిసి రోడ్డు, పట్టణం నుండి బైపాస్‌కు వెళ్ళే రహదారి, మెయిన్ బజార్‌లో ఆక్రమణలతో ఆయారోడ్లు కుచించుకుపోయి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్ప డుతూ ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. ప్రభుత్వం కొన్నేళ్ళ క్రితమే నిధులను మంజూరు చేసినా పనులు ప్రారంభం కాకపోవటంతో బిసిసి రోడ్డు విస్తరణ పనులు కలగానే మిగిలిపోయాయి. ఇకపోతే డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థం పారిశుద్ధ్య లోపం పట్టణ ప్రజల పాలిట శాపంగా మారింది. దోమల బెడద అధికమైంది. పారిశుద్ధ్యం లోపించటం డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా తయారవ్వటం డ్రైనేజీ కాలువల నుండి మురుగునీరు రోడ్లపై పారుతుండటం కారణంగా దోమలకు నిలయంగా మారిపోగా డ్రైనేజీ కాలువలను నుండి దుర్వాసన వెదజల్లుతుండటంతో ఇంటాబయట కూర్చొని మాట్లాడలేని పరిస్థి తుల్లో దోమలు బాబోయ్ దోమలు అంటూ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రజాసంక్షేమం అభివృద్ధికి పాటుపడుతామని ప్రజల సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరిస్తూ పథకాలను నేరుగా వారి ధరికి చేరుస్తామని ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చినా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారు తోంద న్నది పలువురి వాధన. ఎక్కడచూసినా పారిశుద్ధం లోపించి డ్రైనేజీ అస్థవ్య స్థంగా మారిపోయి దోమలు విజృంబిస్తూ దుర్వాసన వెదజల్లుతున్నప్పటికీ నిర్మా లనా చర్యలు చేపట్టాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతున్నారన్న ఆరోపణలు వినిస్తున్నా యి. ఇదిలావుండగా గత ఎన్నికల హామీలో బాగంగా పన్నుల భారాన్ని తగ్గించాలని కోరుతూ ప్రజల విజ్ఞప్తి మేరకు పామిడి నగరపంచాయతీని గ్రామపంచాయతీగా మార్పు చేయించిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి డిడిఓ కోడ్, క్యాడర్ స్టెంత్ అమలు చేయించటంలో ఇప్పటికీ ప్రయత్నాలు చేస్తున్న ప్పటికి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది ఫలితంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వేతనాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎంపిఆర్ డ్యాం వరదనీటితో నిండిపోవటం పెన్నానదికి పెద్దఎత్తున నీటిని విడుదల చేయటం నదీ పరివాహక ప్రాంతం ఉధృతంగా ప్రవహించటం కారణంగా పామిడి-కల్లూరు మధ్యనున్న పెన్నానది రోడ్డు పూర్తిగా ధ్వంమైంది. రోడ్డుపై నీరు ఉధృతంగా ప్రవహించటంతో రోడ్డు కోతకు గురై కొట్టుకుపోవటం మూడో కాలువ వద్ద రోడ్డు పూర్తిగా కుంగిపోం ఉంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడటం గత నెల రోజులుగా ఆర్టీసీ బస్సులు సైతం పామిడి జాతీయ రహదారి గుండా రాకపోకలను కొనసాగిస్తున్నాయి. ఫలితంగా ప్రయాణికులు, వ్యాపారస్థులు అనేక ఇబ్బందులకు గురవుతుండగా నిత్యం రద్దీగా ఉంటున్న పామిడి పట్టణం నిర్మానుశ్యంగా వస్త్ర వ్యాపార రంగం మరింత అభివృద్ధి చెందాలంటే వ్యాపారులు, ప్రజలు, ప్రయాణికుల సౌకర్యంగా ఆర్టీసీ బస్సులు ఇక్కడ రాకపోకలు సాగించటం ద్వార మాత్రమే సాధ్యమవుతుంది. ప్రభుత్వం నుండి నిధులను రాబట్టి పూర్తిగా ధ్వంమైన పెన్నాదని రోడ్డును నిర్మించాలని అప్పటివరకూ బైపాస్ గుండా ర